# బీఆర్‌ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

- గులాబీ ధాటికి ప్రతిపక్షాల బేజారు..
- రోజురోజుకూ పెరుగుతున్న గులాబీదళం
- ఖాళీ అవుతున్న ప్రతిపక్ష పార్టీలు



ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి చేరికలు



విప్ గంప గోవర్ధన్ సమక్షంలో పార్టీలో చేరుతున్న చిన్నమల్లారెడ్డి ఉపసర్పంచ్ అనిత దంపతులు

వేల్పూర్/ఆర్మూర్/ఆర్మూర్ టౌన్/ మాక్లూర్/ ఖలీల్‌వాడి/సదాశివనగర్/నవీపేట/కామారెడ్డి రూరల్, అక్టోబర్ 31 : సీఎం కేసీఆర్ జనరంజక పాలన, జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై అన్ని నియోజకవర్గాల్లో వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరికల పరంపర కొనసాగుతున్నది. ప్రతిపక్ష పార్టీల్లోని కార్యకర్తలు, నాయకులు వందలాదిగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారు.

**మంత్రి వేముల సమక్షంలో..**

తాజాగా కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలం బట్టాపూర్, మోర్తాడ్ మండలం శెట్‌పల్లి, భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు ఇతరులు సుమారు 500 మంది వేల్పూర్‌లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో మంగళవారం చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో..**

ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం మాక్లూర్ మండలం రాంచంద్రపల్లి గ్రామానికి చెందిన 200మంది బీజేపీ నాయకులు, యువకులు, ఆర్మూర్ పట్టణంలోని మహాలక్ష్మి కాలనీకి చెందిన పలువురు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

**సొంత గూటికి చిన్నాపూర్ ఉపసర్పంచ్**

మాక్లూర్ మండలంలోని చిన్నాపూర్ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ అహ్మద్‌పాషా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో తిరిగి బీఆర్‌ఎస్‌లో చేరారు.

**అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా సమక్షంలో..**

అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా సమక్షంలో గోల్ హన్మాన్ వైశ్య సంఘం అధ్యక్షుడు, జెండా బాలాజీ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చిన్నగంగారాం, సభ్యులు, దుబ్బ ఆర్య వైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే జాజాల సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు..**


ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో సదాశివనగర్ మండలం ఉత్తునూర్ కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 200 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**బోధన్ ఎమ్మెల్యే షకీల్ సమక్షంలో ..**

బోధన్ ఎమ్మెల్యే షకీల్ సమక్షంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు నవీపేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి..**

కామారెడ్డి మండల కేంద్రంలోని చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ మీసాల అనిత, భర్త రాజిరెడ్డి ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు సమక్షంలో కాంగ్రెస్‌ను వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి విప్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



మంత్రి వేముల సమక్షంలో పార్టీలో చేరిన వివిధ గ్రామాల నాయకులు



బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

## మంత్రి వేములకు మద్దతుగా ఏకగ్రీవాల జోరు



మంత్రికి తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న భీమ్‌గల్ మండలం పిప్రిగ్రామానికి చెందిన వడ్డెర సంఘం మహిళలు

వేల్పూర్, అక్టోబర్ 31 : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి విశేష ఆదరణ లభిస్తున్నది. పలు కులసంఘాల వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నికల్లో మంత్రికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని బట్టాపూర్ నుంచి గౌడ సంఘం, కమ్మర్‌పల్లి నుంచి గోసంగి సంఘం, భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామం నుంచి ఒడ్డెర సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్‌రెడ్డికే మా ఓటు అంటూ పలువురు కుల సంఘాల నాయకులు, మహిళలు ముక్తకంఠంతో నినదించారు. తీర్మాన పత్రాలు మంత్రికి అందజేశారు. ఏకగ్రీవంగా మద్దతు తెలపడంపై మంత్రి వేముల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. వారి అభిమానానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలు

- 14 రోజుల పాటు పలు ప్రాంతాల్లో అమలు
- కమిషనర్ ఆఫ్ పోలీస్ కల్మేశ్వర్

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 31 : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఈనెల 30వ తేదీన ఉన్న నేపథ్యంలో 14 రోజుల పాటు పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని సీపీ కల్మేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, నవంబర్ 15న నామినేషన్ల విత్‌డ్రా ఉన్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని వివరించారు. ఈనెల 3 ఉదయం 6 నుంచి నవంబర్ 16వ తేదీ ఉదయం 6 గంటల వరకు నిబంధనలు కొనసాగుతాయని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, ERAGADINLA PADMA R/o. H.No. 3-125, Fathepur, Armoor, (D) Nizamabad. Changed my Surname/ Name as PENUGONDA PADMA

NTZ-318448

**CHANGE OF NAME**


★I'm SHAIK KHAJA, R/o. H.No. 2-71, Donkeshwar, Nizamabad District, TS. Changed My Minor Daughter Name from REHAN FATHIMA to SHAIK ALISHA.

NT-320723

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535




**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.